మొగ్గలో ముళ్ళు

శాంటిల

ఉన్నట్టుండి హఠాత్తుగా ఆగిపోయింది దక్షిణ్ ఎక్స్ప్రెస్.

"ఇంకా భోపాల్ ఎంత దూరముంటుందో?" మలయప్పన్ ప్రశ్నించాడు.

ఎంత లేదన్నా గంట ప్రయాణం" కుంచప్ప జవాబిచ్చాడు.

"టైమెంత?" నాయర్ అడిగాడు.

"మూడున్నర. రెండుగంటలు లేటు" కుంచప్ప సమాధానం.

"ఎందుకింతసేపు ఆగినట్టు" ఇది మీనన్ సందేహం.

"ఇంజన్‌లో ఏదో భాగం చెడిపోయిందట బాగయ్యేసరికి చాలా సేపు పట్టవచ్చు."

"డ్రైవరునూ, గార్డునీ పర్యాప్తు చేసి వచ్చిన కుంచప్ప తెల్పాడు. అరే! బాప్‌రే ఇది అడివిలాగుంది.

తినడానికేమైనా" మలయప్పన్ విసుగు ప్రకటించాడు.

"తమ్ముడూ! అరణ్యమేమీ కాదోయ్. రైలుకట్టకు ఇటువున్న కమలా తోటలు చెప్పడంలేదూ! అవిగో చూడు. ఆగుత్తులలో సంత్రాలు నెల్లాళ్ళలో తేనెలు నింపుకొంటాయి" మందహాసంతో అందించాడు కుంచప్ప.

ఈ మాట్లాడు కొనేముగ్గురూ ఎవరనుకున్నారూ. దక్షిణ్ ఎక్స్ప్రెస్‌లో రిజర్వుడు కంపార్ట్‌మెంట్‌లో వున్న మిలిటరీ వాళ్ల నూరుకు పైగా దాంట్లోవున్న జవానులంతా కేరళావాండ్లే.

ఎక్స్ప్రెస్ ఎవరితోనూ చెప్పా చెయ్యకుండా అగిన ఆస్థలం మధ్య ప్రదేశ్‌లో ఓచక్కని మైదానప్రాంతం కనుచూపుమేర కమలాతోటలు; మధ్యమధ్యన గోదుమ విత్తిన పొలాలు-అపచ్చపచ్చ పువ్వుల ఆవచేలు. సీతాకాలంవద్దామా వద్దా అని తొంగి చూస్తున్నదేమో ఆపైరు "ఎంతకుతావే తల్లీ! రావమ్మా" అని స్వాగతం పలుకుతున్నట్టు ఆనందంతో తల యూపుతున్నాయి. శరత్కాలం కాదు మూడుదాటకుండానే ఎండ నీరెండగా వాలిపోతోంది.

మళయాళీ సైనికులున్న రైలుపెట్టె కట్టెదుట వున్న కమలాతోటలో రైతు టొమేటో పాదులు లాగుందిచక్కగా పెంచాడు. సంత్రాచెట్ల బారుల మధ్య నాగటి చాళ్లలో టొమేటా మొక్కలు నాటారు. అరగజం యెత్తుపందిరి కాని పందిరిగా పాతబడ్డ తేలిక పాటి వెదురు బద్దల్ని చిక్కంలా కలుపుతున్నాయి

నులకతాళ్ళు; కొసల బట్టుకు ఎగబ్రాకే బొమ్మేటో తీగలు నడుమ నడుమ వ్రేలాడుతున్న ఆరముగ్గిన బొమ్మెటోలు ఎన్నెన్నివి. అప్పుడేవేటవేసిన మేకపోతుల గుండెకాయలునెత్తురు చిమ్ముతున్నయా అన్నట్టు చితచితలాడుతూ కండ్లు చూసే వాళ్ళకు నోరూరిస్తున్నాయి. ఏదైనా ఓ పదో పరకో కోసి తెస్తే ఎంత బావుండును తినేందుకు! అని ఒకరికి తెలీకుండా ఇంకొకరికి సుంకయ్యన్‌కి, పంచప్పకి, నాయర్‌కి, మీనన్‌కీ గూడా భ్రమపుట్టింది.

ఇంతలో అక్కడికో కుర్రాడు పన్నెండేళ్ళుండవచ్చు — వచ్చాడు. పైన రావడి అనుకుందామా అంటే దగ్గరలో ఎక్కడా పశువుల జాడ లేదు.

"ఇదిగో అబ్బాయ్! నీ పేరు?" పంచప్ప పిల్లవాణ్ణి తట్టాడు.

"వినూ అంటారు" నవ్వుతూ సమాధానమిచ్చాడు.

"మాదరా! అతోట ఎవరిదీ?"

"మాదే"

"అంహో! కమలా తోటవాడు—మామే ట్రో"

"సంత్రాంతో టూమాటా—ఆ టొమేటోలూ మావే"

"అయితే నీకు నచ్చుతున్నాం గానీ బుట్టెడు టొమేటోలు తేగలవా?"

"ఓ" అంటూ తోటలోకి పరిగెత్తాడు వినూ. పది నిముషాలైనా దాటకుండా బుట్టెడు తాజా టొమేటాలతో నవ్వులు నిండిన మొగంతో వచ్చేశాడు వినూ. ఆవేళ ఆ పసివాడికి ఏదో లాటరీ తగిలినట్టు లక్షనంబరు గుడ్డికట్టు నక్కను త్రొక్కి వచ్చినట్టు సంతోషం హద్దుమీరి కేరింతలు కొడుతోంది.

బుట్టనిండా వున్న కొత్త టమేటోలు చూడ్డంతో మిలిటరీవాళ్ళ కళ్ళు మిలమిల మెరిశాయి. "వాహ్వా! శభాష్!! చాలా బాగున్నాయివళ్ళు. బుట్టెడూ ఎంత?" జట్టీ బేరం పెట్టేశాడు పంచప్ప.

"ఇంకేముంది." తృప్తితో వినూ తన చేతమెడకు పడుకుపెట్టాడు. ఏం తట్టిందో కాని "పరిహాసాయం!" చక్కన అనేశాడు.

"ఇదిగో చూడు చిన్నా! ఇంత చేత పయసుకు అంత పేరాశ కూడదు. నీ కాటా నష్టంలేకుండా. ఏమంటావిస్తా" నవ్వుతూ గిలిపాడు సుంకప్ప.

వినూ మాత్రం సొమ్ము పుచ్చుకు గడగడా పుటపుటు ఉద్దండ పిండం.

"మీరెవ్వరో కాదు - నే చెప్పిందేగాదు. మాతుబుట్టలు పాతిక లేదంటే బుట్టకీ సూరువన్ని ఇంతుంకన్న ఎక్కువేయిస్తా ఏం ఏమంటారు." నవ్వుతూనే తేల్చాడు మరి ఇంకా తడవైతే ఇంటి వుండొద్దా? అన్నట్టు వాళ్ళ మొగాల్లోకి చూసేంటూరా అంటూ చూశాడు వినూ.

"ఖైర్ ఇక్కడున్నట్టు వస్తురారా మరి తెచ్చుకుట్టలు" సుంకయ్యన్ ఫైసలా చేశాడు.

మరో ఇరవైనిమిషాలు నిశ్శబ్దం పిల్లగాడు ఎంత చేసాకీ ా పళ్ళ రాల్చేదీ గుర్తప్పగించి మలయాళీలు చోద్యంగా చూస్తున్నారు. కొందరప్పుడే మొదటి బుట్టలో పళ్ల రసం సొంతం పీల్చెయ్య పట్టు లంకించుకున్నారు. రోజూ వినూకు ఆపని అలవాటే గనక ఒక్క పండేనా చిదక్కుండా రెండుబుట్టలనిండా కోసు కొచ్చాడు. జవానుల ఆనందానికి అవధు ల్లేవు. నాయర్‌ని అడిగి మీనన్ అయిదు రూపాయల నోట్లఅయిదు క్రొత్తవి వినూ చేతిలోకుక్కి ఆప్యాయంగా బుట్టలందు కొని కంపార్ట్‌మెంట్‌లో వాటిని ఖాళీచేసి ఆ కిరీలు కిటికీ లోంచి విసిరేశాడు,

దక్షిణ్‌ఎక్స్‌ప్రెస్ కూతబెట్టి గబు క్కున ఓలాగులాగింది. కుదుపుతోనే ఎంతోవేగం పుంజుకొంది రైలు. వాళ్ళు కనబడినంతసేపు వినూ అటేచూస్తూ కుంచప్ప, నాయర్, మీనన్‌లు చేతు లూపుతూ 'టాటా' చెబుతూంటే కిలకిం నవ్వుకొన్నాడు,

"ఆ బండి తిరిగిరాదు వచ్చినా అక్కడ ఆగదు. ఆగిందే అనుకో ఆ రిజర్వుడు కంపార్ట్‌మెంట్ వుండదు. ఒకవేళవున్నా వేలాదిమైళ్ళ పర్యంతం విస్తరించివున్న మనదేశ సరిహద్దుల్ని అహర్నిశలూ కావలిగా సేందుకు ప్రాణాల్ని సైతం పణంగా ఒడ్డే ఆ సైనికులు రారుగా! అథవా వస్తారనుకొన్నా వాళ్ళకి మళ్ళీ తన టొమేటోలు కావాలిగదా!"

ఇవన్నీ మీకూ నాకూ తెలిసివున్న నగ్న సత్యాలు మరి వినూకోఏమో చెప్పడం ఏమంత తేలికకాదు.

* * *

సంతోషంలో వినూకి సాయంత్రం ఇట్టే అయిపోయింది. ఖాళీ బుట్టలు మంచె క్రింద ఆరిన గోధుమ గడ్డి మడతల్లో దాచేసి ఇంటి మొగం పట్టాడు. దారిలో ఆచిన్న వినూ మెద డులో ఎన్నెన్నో పెద్ద ఆలోచనలు సుళ్ళు దిరుగుతున్నాయి.

"ఇవేళ నే చేసిన ఈ లాభసాటి బేరానికి అమ్మా, నాన్నా నన్ను ఎత్తుకు దింపరు, ఏదో దారి దప్పి ఈగేలం తగిలింది గానీ రోజూ రావద్దు-ఆఁ-అదే వస్తుంది. 'దినాలు బావుంటే దీనారాల కేం కొదవ?' అన్నారు పెద్దలు. ఇక నుంచి నేను మానాన్నను "నన్నూ మార్కెట్టుకి తీసుకెళ్లాలి టొమేటోల బళ్ళతో; సంత్రాల లారీలల్లో" అని పేచీ పెట్టవచ్చు. అదీ కాదంటే అమ్మ తో చెప్పి సిఫారసు చేయించుకోవచ్చు.

పోనీ నాన్న మాట ఏ లాగున్నా అమ్మ నన్ను ఎంతగానో మెచ్చు కుంటుంది. ఔను-మరి-నాన్న టోకు అనీ గీకు అనీ బుట్ట రెండున్నరకి మించి అమ్మకమే లేదు. నేనో బుట్ట ఎనిమిది రూపాయలకు తక్కువగాకండా అమ్మేశాను. పోనీ ఆ కొనుక్కున్న వాళ్లు

గొడవజేశారా కొసరారా అంటే అదీ లేదుగా! నవ్వు మొగాలతో ఆనందంగా అందు కొన్నారే వాళ్లు పళ్ళన్నీ...

వచ్చే పంపక్కి- అమ్మను నాకొక క్రొత్త షరాయీ, షర్టూ కుట్టించమని మారాం చెయ్యాలి! మరింక నన్ను రోజూ "దిష్టిబొమ్మా! సున్నపు పిడతా! అని నలుగురూ నవ్వేట్టు తిట్టవుగా అని ధాటి చెయ్యొచ్చు..."

వినూకు ఏవేవో కొత్త హక్కులు అప్పటి కప్పుడే పుట్టుకు వచ్చినట్టు; హఠాత్తుగా మెజారిటీ తన మీద రెక్కలు గట్టుకు వాలినట్టు విర్రవీగి పోసాగాడు.

తనకి క్రొత్త నోట్లంటే ఎంతో సరదా అమ్మను ఏలాగేనా సరే ఒప్పించి ఆ అయిదు కొత్త కాయితాలు పెట్టెలో తాను ఈనాడు చేసిన ఘన కార్యానికి గుర్తుగా కలకాలం కర్చు చేయకుండా దాచుకోవాలని వినూ ఉబలాటం!

కొడుకు వినూ గడప త్రొక్కుతూనే వాడిలో త్రొక్కిసలాడే ఉత్సాహం ఇట్టే పసిగట్టింది గంగాభవాని. ఆపరవళ్లకి కారణం ఆమెకు అంతు చిక్కడం లేదు.

"అమ్మా!" బిగ్గరగా కేక పెడుతూ కాగిలించుకోబోయాడు తల్లిని వినూ.

"ఏమిట్రా హడావుడి వినూ? ఇంతకీ ..." భవానీని ముగించనీయ కుండానే.

"చెప్పుకో చూద్దాం" పొడుపు కథ విసిరాడు తల్లి మస్తిష్కంలోకి సూటిగా

ఈ సమస్య భవానీని కొంచెం శిరుకున బెట్టింది. కొడుకు కిటుకు పోల్చుకోలేక ఓటమిని ఒప్పుకుంటూ "బాబూ విసిగించక చెబుదూ" అనేసింది.

"ఈవేళ ఈ వినూ దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపేశాడు".

ఛా-ఏంమాటలురా అవీ-భోపాల్ లోనే గాని మరెక్కడా ఆగదు ఎక్స్‌ప్రెస్-ఆమాత్రం తెలీదా నీకు?"

"అమ్మా-ఔనే-నేనూ ఎరుగుదును. అయితే దాన్ని ఈ వేళ తోట యెదుట ఆపుచేయించా-లేదే అదే ఆగిపోయింది. నిజం" పకపక నవ్వాడు వినూ.

"ఇదీ విడ్డూరమే? పైస్టేషనులో ఏదో బండి లైను మీద వుండి వుంటుంది. సిగ్నలు ఇచ్చి వుండరు"

"ఏది ఏమైతేనేం ఆగిపోయింది ఎక్స్‌ప్రెసు" "సరే-ఆగిందే అనుకో- అందువల్ల మనకు ఒరిగిందేమిటి?"

"అదే చెప్పనియ్-బండి ఆగింది. నేను ఎక్కాను" అని ప్రారంభించి కథ సాంతం ఆంగికాభినయంతో రసవత్తరంగా వినూ భవానికి పూసగ్రుచ్చినట్టుగా చెప్పాడు.

కథలో మెరికల్లాగ ఒకటి రెండు సంగతులు భవానీని ఆశ్చర్యంతో ముంచెత్తాయి. కొడుకు చేసిన పనికి మొదట్లో విప్పారిన ఆయమ్మ ముఖం ముగింపు కాడికి వచ్చేసరికి ముడుచుక పోయింది. ఇది చూసిన వినూకు చెప్ప లేని నిరాశ ఎదురయ్యింది. అమ్మతే

ఏందుకలా మూగపోయింది? ఇప్పుడు చిక్కు విప్పుకోవడం వినూ వంతు కావడంతో చిన్నవాడు మరీ చిన్న బోయాడు. నన్ను ఆకాశానికి ఎత్తివేయాల్సిన అమ్మ తన్ను అదే యావగా చూస్తూతానేదో కానిపని చేసినట్లు బిక్క పోతున్నదే! ఇందులోనేచేసిన తప్పేమిటి? అమ్మతోగాని నాన్నతోగాని చెప్పకండా తోటలో టొమేటోలు కోసినా తాను వాటిని నాన్న అమ్మేకంటే హెచ్చుధరకే అమ్మేడుగా! లాభమే వచ్చిందే. తనలో తానే మౌనంగా తర్కించు కొంటున్న వినూను నిలవేసింది. భవాని.

"మాడు నినూ! ఎన్నడూలేనిది నీకంత పేరాస ఎందుకు పుట్టిందీ? టోకు బేరం నాన్న టోకిరీ రెండున్నరకే యిచ్చేస్తారనుకో చిల్లరగానై తే దానికి రెట్టింపు- అంటే అయిదురూపాయలు అదృశ్యంగా వచ్చింది గదా అని పదిరూపాయలంటావురా బుట్ట? కొనుక్కొనే వాళ్ళు పరదేశులు ఆకలిగా వుండో అహ్లాదానికనో మోజుపడితే ఆ తీపిమీద గుంజుకోగూడదు డబ్బు అని నీకెలా తెలియకపోయిందిరా? అవతలివారు పదో పరకో చేతబెడుతున్నారని చాపెయ్యడమే అందుకునేందుకు? అదీ తప్పేనుకో నువ్వు అంతకుమించిన నేరం చేశావు. ఏది తెలిసినా ఏమి తెలియకపోయినా నీకు టోకిరి టొమేటోలు ఈనాటిధర రెండున్నర లేదా మూడుమించి వుండవని అనుకోలేనంత మూర్ఖుడవయ్యావా? నాలుగులేవంటే అయిదు అడగాలి కాని ఒక్కసారిగా పది లాక్కోవాలన్న దుర్బుద్ధీ నీ కెలా అబ్బిందీ? పుట్టిందే తడవు పాడుపని చేశావు. తగుదునమ్మా అని కొత్త అయిదురూపాయలినోట్లు అయిదూ వాళ్లిచ్చేరు గదా అని పట్టుకొచ్చావు.

సరే ఇప్పుడులేదంటే ఆ జవానుల వద్ద పదిరూపాయలు పెన్ను పుచ్చుకొన్నావు. అదివాళ్ళకి తిరిగి ఇచ్చెయ్యాలి. లేకపోతే జనని భవానీమాత మనకి నూరురూపాయలు జుల్మానా విధిస్తుంది బాబూ! రేపు ధంపడిపోయి లేదా గాలి దుమ్ము రేగిగాని చీడపురుగు దొలిచిగాని బండెడుపండ్లు చెడిపోతే అదెందురు దాపురించినాసరే ఇందువల్లనే నీ మూలాన్నే ముప్పు వచ్చిందేమో అని నాన్నా నేనూ దిగులుతో కుమిలిపోవాల్సిందే" అమ్మ ఇంకా దండకంలో మంచిచెడుల తారతమ్యాల్ని కోపుగుచ్చి వల్లిస్తూనే వుంది.

వినూ పొంగు చల్లారి పోయింది చప్పగా విర్ర వీగడం ఇలా విరిగి పోతుందని ఆబిడ్డ సుంతైనా కానుకో లేక పోయాడు. అమ్మను ఎంతో సంతోష పెడతానని ఆపసికందు

కన్నుకల కరగి నీరైపోయి రెండు కళ్ల వెంబడి పైనుబికి ఉబికి వస్తోంది. "ఇంక ఎప్పుడూ ఇలాంటి తప్పు చెయ్యనమ్మా క్షమించవూ" తల్లికి గూడా కళ్లనీళ్ల గమ్మాయి—

క్షమాభిక్ష వేడుకొన్నాడన్న మాటే గాని వినూ మెదడులో రైళ్లు పరుగు పెడుతున్నాయి. ఊహాలు పాదరసంలా ప్రాకి పోతున్నాయి. మెరుపులాగ ఓ ఆలోచనతట్టి "అమ్మా! ఓపని చేస్తేనో" దీనాతి దీనంగా బ్రతిమాలుతున్నాడు.

"ఏమిటి"

"అమ్మా—రేపు సరిగ్గా ఆసైముకీ రైలు పట్టాల దగ్గర ఆగి ఎర్రజెండా వూపి ఎక్స్ప్రెస్సు ఆపేస్తా"

"అయ్యయ్యో ఏమి ఆలోచనరా అదీ?

"ఔనే—ఏం(విటంటావే(— బండిని నిలబెట్టి వాళ్ల రూపాయలు వాళ్లకిచ్చేస్తా"

రాత్రి బోపాల్ నుంచి వచ్చిన మాధవ్‌తో భార్య భవానీ వినూ చేసిందంతా చెప్పింది. విన్న ఆయజనూని విస్తుపోతూ "భవానీ! మనవాడు కొంత తెలియక చేశాడు ఆ తప్పు. తెలియక జేసినా తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే అన్నారు.

క్రమంగా రోజులు దొర్లిపోతున్నాయి వినూ మాత్రం జరిగిన దానికి నివారణగా, ఏమిటీ చెయ్యడం? అని అనుక్షణం సంశోధనలో నిమగ్నమయ్యే వుంటున్నాడు.

ఓనాడు వినూ చదువుకొనే బడిలో మాష్టారు అనుకోకుండా వాళ్ల యింటికి వచ్చాడు. మాధవ్ ఆవేళా లేడు వూళ్లో —భోపాల్ వెళ్లాడు. ఆసమయంలో వినూ గూడా లేడు "భవానీ—నీకో శుభవార్త చెప్పేందుకొచ్చాను".

"పెద్ద పెద్ద వాళ్లకు గూడా తట్టని గొప్ప బుద్ధి చిన్నవాడు వినూకి పుట్టిందమ్మాయ్"

"ఏమిటి మాష్టారూ మీరనేది" భవాని ఆశగా అడిగింది.

"నిజంగా వాడు మీబిడ్డ అనిపించుకొన్నాడనుకో దేశభక్తి, ఉదారత్వం, మంచితనం పుణికి పుచ్చుకున్నాడంటే నమ్మూ"

"సరిహద్దుల్ని ప్రాణాలొడ్డి అహర్నిశలు దేశభక్తితో అష్టకష్టాలకూ ఓర్చి పోరాడే జవానుల కోసం వినూ ఇవాళ రక్షణ నిధికి పదిరూపాయలు విరాళంగా యిచ్చాడు ఇస్తూ రసీదులో ఏమని వ్రాయమన్నాడో తెలుసా?" "......" ఇదీ ప్రశ్నార్థకమే మౌనరూపం దాల్చిన భవానీ చూపు.

మాష్టారూ! ఈ ద్రవ్యం మా అమ్మ భవానీ, నాన్న మాధవ్‌లు సమర్పించిన చిన్న కానుకగా వ్రాయించండి" అని ప్రాధేయ పడ్డాడు". "..." చివరి చురక విన్న భవానీ రెండు కళ్లనుండి చివాల్న రెండు బిందువుల్ని భారంగా బయటకు నెట్టింది. మరి అవి ఆనంద బాష్పాలో దుఃఖాశ్రువులో ఆతల్లి భవానీ మాతకే...కాదు భారతమాతకే యెరుక.